# ప్రజల మాట ప్రగతి బాట

# మేడ్చల్ నియోజకవర్గం



లాల్‌గడి మలక్‌పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత శాలిని మహేందర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనితలాలయ్య, పార్టీ శ్రేణులు.



నాగారంలో కారు గుర్తుకే ఓటు వేయాలని కూరగాయల వ్యాపారికి డమ్మీ ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, నాయకులు



ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగారంలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

## కీసరగుట్టలో భక్తుల సందడి



కీసరగుట్టపై శివలింగాలకు పాలతో అభిషేకం చేస్తున్న భక్తులు

**కీసర, నవంబర్ 26:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడిపోయింది. గర్భాలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్తీకదీపాలను వెలిగించి మొక్కులను తీర్చుకున్నారు. అదేవిధంగా చీర్యాల్ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఘనంగా సత్యనారాయణవ్రతాల వేడుకలను భక్తులు నిర్వహించారు.

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి..

**బోడుప్పల్,నవంబర్26:** ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ అందిస్తున్న సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని చెంగిచర్ల డిపో మేనేజర్ కవిత సూచించారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వీసులకు విశేషస్పందన లభించినట్లు ఆమె తెలిపారు. కేవలం రూ.500కే 5పుణ్యక్షేత్రాల దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 7989294648,9111050582౦ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## మద్యం నిల్వల పట్టివేత

**మేడ్చల్,జనవరి26:** మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లిలో ఆదివారం సీఐ నవనీత ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచి మద్యాన్ని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గుండ్లపోచంపల్లిలోని దొడ్ల నవీన్‌కుమార్ ఇంట్లో, మేడ్చల్‌లోని చెరువుకొమ్ము సాయి కమల్ ఇంట్లో దాడులు నిర్వహించగా 139 బాటిళ్ల మద్యం లభ్యమైంది. ఈ మేరకు ఇరువురిపై కేసులు నమోదు చేసినట్టు సీఐ నవనీత తెలిపారు.



మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్‌లో మంత్రి మల్లారెడ్డి ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు



డబిల్‌పూర్‌లో మంత్రి మల్లారెడ్డిని గజమాలతో సత్కరించిన ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, సర్పంచ్ గీత భాగ్యరెడ్డి

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- గెలిపించండి..అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా..
- కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోకండి..
- మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో మంత్రిమల్లారెడ్డి ప్రచారం



కీసర: గోధుమకుంటలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ రూరల్, నవంబర్ 26:** తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి మరింత అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి, రాయిలాపూర్, శ్రీరంగవరం, డబిల్‌పూర్ గ్రామాల్లో ఆదివారం ర్యాలీ, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు.ఓట్లు దండుకోవడానికి వస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మరోమారు గెలిపిస్తే గ్యాస్ సిలిండర్‌ను రూ.400కు, పింఛన్లు రూ. 5వేలవరకు,రైతు బంధు రూ. 15 వేలు, మహిళలకు రూ .3వేల ఆర్థిక సహాయం అందించనున్నామని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిపించినందుకు శక్తివంచన లేకుండా పాటుపడి నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశానని అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విజయనందరెడ్డి, మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, మాజీ ఎంపీపీ పద్మ జగన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్, సర్పంచ్‌లు గీత భాగ్యరెడ్డి, నర్మదా గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు అనూప శ్రీకాంత్‌రెడ్డి, ప్రకాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, అంతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, జగన్‌రెడ్డి, భాగ్యరెడ్డి, అశోక్, రమాదేవి, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రికి జన నీరాజనం

మేడ్చల్ మండలంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డికి గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతంతో నీరాజనం పట్టారు. డబిల్‌పూర్ గ్రామంలో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, సర్పంచ్ గీత భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి గజమాల సమర్పించారు. ఆయా గ్రామాల్లో బోనాలతో,మహిళలు మంగహారతులతో మంత్రికి తిలకందిద్దారు. శ్రీరంగవరంలో జడ్పీటీసీ విజయనందరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మలు, పోతరాజులతో స్వాగతం పలికారు.



మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో మంత్రి మల్లారెడ్డికి హారతి పడుతున్న మహిళలు



రాంపల్లిదాయరలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

## మాదిగలను పట్టించుకోని బీజేపీ,కాంగ్రెస్



**ఘట్‌కేసర్,నవంబర్26:** మాదిగల సమస్యను కాంగ్రెస్, బీజేపీలు ఏనాడూ పట్టించుకోలేదని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో మాదిగల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు.దాదాపు 30 సంవత్సరాలుగా వర్గీకరణ సమస్యను ఆ పార్టీలు ఇప్పటి వరకు పరిష్కరించలేదని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ వర్గీకరణ సమస్యను పరిష్కరించే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఎన్నికలు వస్తేనే మాదిగలు గుర్తు వస్తారు మంత్రి అన్నారు.ఎస్సీ వర్గీకరణ కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని మంత్రి అన్నారు. పనిచేసే ప్రభుత్వానికి దళితులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకుడు మల్లేష్, కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు,మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీకి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి రాజీనామా

### మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



**శామీర్‌పేట, నవంబర్ 26:** బీజేపీకి మరో షాక్ తగిలింది.తూంకుంట మున్సిపాలిటీకి చెందిన బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి నూనెముంతల రవీందర్‌గౌడ్ పార్టీని వీడాడు. పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి మంత్రి మల్లారెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఆయన నివాసం మంత్రి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు లేని చోట ఉండడం కన్న అభివృదద్ధే లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌తో నడవాలని, బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని మంత్రి,రవీందర్‌గౌడ్‌కు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేయాదవ్, యాదగిరి, గోపాల్‌రెడ్డి, సాయియాదవ్, దీపక్‌రెడ్డి, మహిపాల్‌పాల్గొన్నారు.